

# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

శుక్రవారం 29-08-2025 పేజీలు : 11


వరంగల్ : సాదా బైనామాలకు అడ్డంకులు తొలిగాయి. ఐదున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన 112జీవో స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావటంతో పాటు ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారంపై విధివిదానాలను హైకోర్టుకు సమర్పించింది. దీంతో హైకోర్టు తన ముందు ఉన్న పిల్‌ను కొట్టివేసింది. ప్రభుత్వం సాదా బైనామాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2020 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,66,784దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లోనూ భారీగా సైదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్‌తో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగుతుందనే ఆనందంలో అన్నదాతలు ఉన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది సాదాబైనామాలు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్య పరిష్కరించేందుకు 2016లో జీవో నెం.153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2వ తేదీకి ముందుగా సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో నెంబరు 112ను జారీ చేసింది.

మిగతా 11లో...




- ఐదున్నరేళ్ల రైతుల ఎదురుచూపులకు తెర - హైకోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణకు మార్గం సుగమం - గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తెచ్చిన జీవో 112పై హైకోర్టులో కేసు



2 లో..

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు ల కొరకు సీఎం రేవంత్ రెడ్డి

# ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే జీఎస్సార్
- భూపాలపల్లి ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- వంటగదిలో ఆహార పదార్థాలను రుచి చూసిన ఎమ్మెల్యే

## అక్రమాలకు పాల్పడిన బ్యాంక్ మేనేజరును

# సస్పెండ్ చేయాలి





11 లో..

- బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్
- మేనేజర్ పై సిబిఐ విచారణ జరిపించాలి
- క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో
- "ప్రజాజ్యోతి" వార్త కథనాలకు విశేష స్పందన

# ప్రతి ఒక్క రైతుకు యూరియా అందజేస్తాం

**- ఎవరు ఆందోళన చెందవద్దు- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..బుధవారం 200 మంది రైతుల పేర్లను నమోదు చేసుకోగా వారికి గురువారం యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని,గురువారం పేర్లు నమోదు చేసుకున్న వారికి సాయంకాలం వరకు బస్తాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తి స్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.గురువారం వర్షం తగ్గుముఖం పట్టడంవల్లఒకేసారిరైతులందరూకార్యాలయానికిచేరుకున్నారని,యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు.రానున్న రోజులలో జిల్లాలోని రైతులందరికీ సరిపడ యూరియా బస్తాలను నిల్వ చేస్తామని, దీనికై ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలపై భారాలు పెంచడానికే కేంద్ర విద్యుత్తు చట్టం

**బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించి ప్రజలపై భారాలు మోపేందుకే నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజా వ్యతిరేక నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈరోజు ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ల 25వ వర్ధంతి డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చి నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్లు ప్రవేశపెట్టిందని ఈ క్రమంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమవుతున్నారని తమ ఇష్టానుసారంగా కరెంటు చార్జీలను పెంచేందుకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నిరసిస్తూ ఉద్యమాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి కనీస చలనం కలగకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు లోబడి డిస్కాం లుగా విడగొట్టి ప్రైవేటీకరించేందుకు పూనుకుంటే వామపక్ష పార్టీలు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడినారని ఈ క్రమంలో చలో అసెంబ్లీకి పిలుపునిస్తే లక్షలాదిమంది పోరాటంలో పాల్గొన్నారని అప్పటి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి లాఠీలను తూటాలను తుపాకులను ఉపయోగించి రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి ప్రాణాలను బలి కొన్నారని వందలాది మందికి గాయాలయ్యాయని పేర్కొన్నారు ఆ విద్యుత్ పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైందని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు విద్యుత్ చార్జీల జోలికి రాలేదని అదే గుణపాఠం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పదని ఇప్పటికైనా కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగళ రాధసుద జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు కర్నే సాంబయ్య భైరబోయిన నరసయ్య గడ్డం స్వరూప గుర్రం రవి గణిపాక బిందు కందికొండ సాంబయ్య అజయ్ విజయ లక్ష్మి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

**- భూపాలపల్లి ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**- వంటగదిలో ఆహార పదార్థాలను రుచి చూసిన ఎమ్మెల్యే**





**భూపాలపల్లి టౌన్ , ప్రజా జ్యోతి ,ఆగస్టు 28:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భోజనం ఉదయం భూపాలపల్లి మంజూరునగర్ లోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గదిలో విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాలను మీడియా మిత్రులతో కలిసి టేస్ట్ చూశారు. అనంతరం ఎమ్మెల్యే అన్ని తరగతి గదులను కలియ తిరుగుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. తరగతి గదుల్లో కూర్చోడానికి బెంచీలు కావాలని పలువురు విద్యార్థులు అడిగారు. అదేవిధంగా, తరగతి గదులకు కిటికీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు తరగతి గదుల్లోకి వస్తుందని పలువురు విద్యార్థులు తెలిపారు. సీసీ రోడ్లు, బాత్రూమ్స్, డార్మెటరీ, డ్రైనేజీ, తరగతి గదిలోకి పాములు రావడం తదితర సమస్యలను విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను అట్టి సమస్యలను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద న్నారు. అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు.

# విఘ్నాలు తొలగించవయ్యా గణపయ్య

**భక్తితో వేడుకున్న జీఎంఆర్ గణేష్ భక్తులు**

**జి.ఏం.ఆర్ లో ఘనంగా ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు**



**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 28:** జిల్లా కేంద్రంలోని మంజూర నగర్ లో గల జిఎంఆర్ నందనం వెంచర్ నందు, వెంచర్ అభివృద్ధి కమిటీ సహకారంతో, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజున స్వామి వారికి బైరి పద్మ పరమేశ్వర్ దంపతుల చే వివిధ రకాల పుష్పాలు , వివిధ రకాల పత్రుల తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పూజ అనంతరం స్వామి వారి యొక్క మంగళహారతులు తీసుకొని , స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రాచమడుగు శాంత లక్ష్మణరావు మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు జి.ఎం.ఆర్ నందనం వెంచర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, కోశాధికారి తిరుపతి, ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, తో పాటు కమిటీ సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బల్ల మహేందర్ ,కార్యదర్శి దుర్గారావు, కోశాధికారి రవి, రమేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం 8 వ ఆవిర్భావ వేడుకలు



**టేకుమట్ల ఆగస్టు 28 ప్రజాజ్యోతి న్యూస్:** సర్దార్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం 8వ ఆవిర్భావ వేడుకలు అలాగే సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారాలుఅందిస్తున్న సందర్భముగా.ఈ నెల 29 శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు కార్యక్రమానికి హాజరు కావాలని బీసీ సంక్షేమశాఖ %డ% రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందించిన రాష్ట్ర కమిటీ సభ్యులు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్, రాష్ట ప్రధాన కార్యదర్శి పల్లమ్ సోమన్నగౌడ్, రాష్ట ఉపాధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్, కోశాధికారి రేగటి నాగరాజుగౌడ్.

# స్థానిక ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** వచ్చే నెల సెప్టెంబర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం పత్రికా ముఖంగా కోరారు. ఈ సందర్భంగా ఆయన ఇంకేమన్నారంటే..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు వందకు వంద శాతం క్రియాశీలకంగా పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చి కూడా రెండు సంవత్సరాలు కావస్తుందని, కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్ ను ప్రకటిస్తామన్న హామీని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. అడుగు దూరంలో ఆగిన ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం.ఆర్టీసీ ప్రభుత్వ విలీనం 90% శాతం పూర్తి అయ్యిందని, ఒకే ఒక్క కలం పోటుతో విలీనం తేదీ కోసం 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ కార్మికులుగా మేమందరం విజయవంతంగా కృషి చేయడం వలన ప్రభుత్వానికి పేరు, ప్రతిష్టలు తీసుకురావడమే కాకుండా ఇటీవల 200 కోట్ల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని 6,700 కోట్ల డబ్బును ఆదా చేసుకొ ని సంబురాలు చేసుకున్నాం. ఒక బస్సులో రెండు బస్సుల మందికి పైగా ప్రయాణీకులు జర్నీ చేస్తున్నా ఓపికతో డ్యూటీలు చేస్తున్నాం. తెలంగాణ రైతంగానికి 9 రోజులలో 9 వేల రూపాయల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ ను అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మీ మాటే శాసనంగా గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటించడమే కాదు, ఆచరణలో చూపి అందరి దృష్టిని ఆకర్షించారు. విలీనం పైన కూడా అదే విధంగా మీ మాటే ఆర్టీసీ కార్మికులకు శాసనం కావాలన్నారు. జీతాల పెరుగుదల లేక నేటి సమాజంలో పెరిగిన ధరలకు తోడు కుటుంబ పోషణ, పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ఆర్టీసీ ఉద్యోగులు అప్పుల ఊబిలోకి నెట్టబడ్డారు. అప్పులకు వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత రాష్ట్రంలో అతి తక్కువ జీతాలతో ఎక్కువ కష్టపడుతున్న ఆర్టీసీ కార్మికులకు సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల కానున్న స్థానిక ఎన్నికల కోడ్ ను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ లోనున్న రెండు పీఆర్సీలలో ఒక పీఆర్సీ ఏప్రిల్ 2021 తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులతో సమాన జీత భత్యాలు ఉండే విధంగా 48% శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని ఆయన అన్నారు. 2021లో 3,800 కోట్ల ఆదాయం, 2025లో 8,700 కోట్ల ఆదాయం 2026లో ఆర్టీసీ ఆదాయం ఏకంగా 10 వేల కోట్ల రూపాయల ఆదాయంతో ఆర్టీసీ సరికొత్త రికార్డు సృష్టించబోతుంది. అంటే ఆర్టీసీ లాభాలు వెయ్యి కోట్ల నుంచి 1500 కోట్ల వరకు ఉంటుంది. 52 నెలల వేతన సవరణ జాప్యానికి ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేదు, వేతన పెంపు భారం పూర్తిగా ఆర్టీసీకే చెల్లుతుందన్నారు. కావున వేతన సవరణ కోసం ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, తద్వార ప్రభుత్వ విలీనం చేస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు సీఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని వేణు విజ్ఞప్తి చేశారు.

# రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం



**వెంకటాపురం,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యలపై ఆందోళన పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని అఖిలపక్ష సమావేశం తీర్మానించింది.గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో వేల్పూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ..రోడ్ల సమస్యపై ఎమ్మెల్యేతో పాటు జిల్లా మంత్రి సీతక్కతో పలుదపాలు చర్చలు జరిపామని ప్రజల ఎదుర్కొంటున్న రోడ్లు,బస్సు సౌకర్యాలపై ఉన్నత అధికారుల దృష్టికి పలుసార్లు తమ పార్టీ నాయకత్వం తీసుకువెళ్లిందని,అఖిలపక్షంతో తాము కూడా సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈనెల 30న ఎమ్మెల్యేతో అఖిలపక్ష నాయకులతో చర్చలు జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు మాట్లాడుతూ..అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నతాధికారులను కలిసి మెమొరాండాలు అందజేయాలని,ప్రభుత్వం స్పందించేదాన్ని బట్టి రోడ్ల సమస్యలపై కార్యచరణ చేపట్టాలని అన్నారు.టీడీపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మణరావు మాట్లాడుతూ..రోడ్ల సమస్యపై ఇప్పటికే ఆందోళన పోరాటాలు చేయడం ఆలస్యమైందని మండల ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న ఈ సమస్యపై త్వరగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని దానికి తమ పార్టీసిద్ధంగా ఉంటుందని అన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..రోడ్ల ˘మస్యపై నిరస నలు,ధర్నాలు, రాస్తారోకులు,మండల బంద్ మండలంలోని ప్రజలందరి సహకారంతో విజయవంతమైనని,భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని రోడ్ల సమస్య పరిష్కారానికై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.హాజరైన రాజకీయ పార్టీల నాయకులందరూ తమ అభిప్రాయాలను వెల్లడించారని,30వ తేదీన ఎమ్మెల్యేతో అఖిలపక్షం నాయకులు చర్చించిన తరువాత తదుపరి కార్యాచరణ ఉంటుందని రోడ్ల సమస్యల పరిష్కారానికి చేసే పోరాటంలో కలిసివచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని పోతామని ఈ పోరాటాలకు ఆందోళనకు మండల ప్రజానీకం అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి,బిఆర్ఎస్ నాయకులు దర్రా దామోదర్,ముదుంబ శీను,తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆత్మకూరు పట్టాభి,సిపిఎం నాయకులు కుమ్మరి శీను,కట్ల నరసింహ చారి,చిట్టెం ఆదినారాయణ,కొగిల మాణిక్యం,మార్కెట్ కమిటీ సభ్యులు యాలం సాయి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేర్ల వల్లనే ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**- ఏఎస్పి ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను పటిష్టంగా పరిరక్షించాలని గురువారం వెంకటాపురం తహసిల్దార్ వేణుగోపాల్ కు ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పి ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 244(1)ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల ద్వారా ఆదివాసులకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులు కల్పించబడ్డాయని వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.ఆదివాసుల సాగులో ఉన్న భూములకు పట్టాలు గూర్చి రెవెన్యూ అధికారులను అడుగుతే అసైన్మెంట్ అని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరులకు ధరణి పేరుతో ప్రభుత్వ భూములు అంకన్నగూడెం(జడ్),వీరభద్రవరం(జడ్)సూరవీడు(జి)(జెడ్)చిన్నడ(జడ్), వెంకటాపురం(జడ్)నూగురు(జి),మరికాల(జడ్)బోదాపురం(జడ్)(జి)ప్రభుత్వ భూములు అక్రమ పట్టాలకు సర్వేర్ల ద్వారానే ఆద్యం పోశారని మండిపడ్డారు.షెడ్యూల్డ్ ప్రాంతాల1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు సర్వేర్లు తప్పుడు రిపోర్టుల ప్రకారం అక్రమ పట్టా పాస్ పుస్తకాలు గిరిజనేతరులు పొందారన్నారు.భూభారతి (ఆర్.ఓ.ఆర్)చట్టం-2025లో షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలకు విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులకు వచ్చిన అక్రమ పట్టా పాస్ పుస్తకాలు,సర్వేర్ల రిపోర్టులపై సమగ్ర విచారణ జరిపి ఎల్.టీ.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,కార్యదర్శి కుర్సం శంకర్,బొగ్గుల రాజ్ కుమార్,తాటి నాగరాజ్,పూనెం అర్జున్,సోడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా మేరీల్యాండ్ లో వినాయక చవితి వేడుకలు

**-ఘనంగా జరుపుకున్న ప్రవాస భారతీయులు**



**వెంకటాపురం,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** అమెరికాదేశంలోని మేరీ ల్యాండ్ రాష్ట్రంలో ప్రవాస భారతీయులు ఆదిదేవుడైన మహాగణపతి విగ్రహాలను ప్రతిష్టించి వినాయక చవితి వేడుకలను ఎంతో ఆధ్యాత్మికంగా భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపుకున్నారు.బుధవారం వినాయక చవితి సందర్భంగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా ఇంటింటా బొజ్జ గణపయ్యను భక్తిశ్రద్ధలతో పూజించారు.తెల్లవారుజామున లేచి తమ ఇళ్ళను శుభ్ర చేయడంతో పాటు మామిడి తోరణాలు,వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ఇంటింటా ఉండ్రాళ్ళు,పాయసం,దద్దోజనం,పులిహోర,ఇలా రకరకాల పిండివంటలు ఇంట్లోనే తయారుచేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.పిల్లలు,పెద్దలు,స్నేహితులు,బంధుమిత్రులు,పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఇంటింటా పూజలు చేసి ఐక్యతను పెంపొందించే ఈ ఉత్సవం ప్రతి కుటుంబాన్ని ఒకటిగా చేస్తుందని,వినాయక చవితి కేవలం ఒక పూజ మాత్రమే కాదు అది ఒక పంచ భౌతిక ఉత్సవం.ఆధ్యాత్మికత,అనుబంధం,ఆనందం కలిసి ఓ మహోత్సవంగా మారుతుంది.పండుగ రోజంతా సంతోషం,భక్తి వాతావరణం నెలకొంటుంది.

# గ్రామపంచాయతీ లలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లో జాబితా ప్రదర్శన

**ఆక్షేపణలు ఉంటే 30వ తేదీ లోపు తెలియచేయాలి**

**ఎంపీడీవో జి.కిషన్**

**రాయపర్తి ఆగస్టు 28 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీలలో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా ను ప్రదర్శించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ఏమైనా ఆక్షేపణలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో కానీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని 30వ తేదీలోపు తెలియజేయాలని అట్టి వాటిని తిరిగి వెరిఫై చేసి ఒకవేళ తప్పులుంటే వాటిని సరిచేసి తిరిగి రెండవ తేదీ ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

**ప్రజలకు ఉచితంగా ఇస్తున్న విద్యుత్ బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరుల ప్రాణత్యాగం ఫలితమే**

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**




**నర్సంపేట/ప్రజాజ్యోతిః**
విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల 25వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ రైతాంగం పై, ప్రజలపై మోపుతున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉత్కృతమైన ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ బారాలు వద్దే వద్దు అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం విద్యుత్ పోరాటం అన్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 100 రోజులపాటు ఈ విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం 9 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు. ప్రతి గడపకు ఈ ఉద్యమం వెళ్లిందని విద్యుత్ ప్రవేటీకరణ జరిగితే పేదలకు, రైతాంగానికి తీవ్రమైన నష్టమని గ్రహించిన ప్రజలందరూ పల్లె పల్లె నుండి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని ఈ సందర్భంగా నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారని అన్నారు. పాలక ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి ఆగస్టు 28 న బషీర్బాగ్ వద్ద ముగ్గురు అమరులను కాల్చి చంపిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బంద్ కు పిలిపిస్తే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను జయప్రదం చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా ఓడించారన్నారు. ముగ్గురు అమరవీరుల బలిదానంతో నేటికీ పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తున్నారని దీనికి కారణం విద్యుత్ పోరాట అమరుల ప్రాణ త్యాగ ఫలితమేనని అన్నారు. సమస్యలతో సతమవుతున్న ప్రజలు కదిలితే ఉద్యమం ఎలా ఉవ్వెత్తున ఎగిసిపడుతుందో చరిత్రలో నిలిచిన ఉద్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద, కార్పోరేట్ విధానాలను కొనసాగిస్తుందని, రాబోయే కాలంలో సరళీకరణ,ఆర్థిక, మతోన్మాద,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో అనేక రకాల సమస్యలు పేరుకుపోయాయని స్థానిక సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మిస్తున్నామని అన్నారు.ప్రజలందరూ ఈ స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి , పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, అన్వర్, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి బిట్ల స్వప్న, జగన్నాథం కార్తీక్, లక్ష్మి, యాక లక్ష్మీ వీరన్న ఎల్లయ్య, రూపా, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా జేఏసీ పోరాటం

**- సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం నిరసనను విజయవంతం చేయాలి**

**- ఉద్యోగస్తులకు పిలుపునిచ్చిన జేఏసీ చైర్మన్ పోలు రాజు, కన్వీనర్ సంపత్ రావు**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా జేఏసీ పోరాటం జరుగుతుందని,సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం నిరసనను విజయవంతం చేయాలని ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలు రాజు, కన్వీనర్ ఎం.సంపత్ రావు పిలుపునిచ్చారు.తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టుటకు గురువారం ములుగు జేఏసీ చైర్మన్ పోలు రాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.అనంతరం పాత పెన్షన్ సాధన సభ వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ములుగు జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పోలు రాజు, జేఏసీ కన్వీనర్ సంపత్ రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలు రాజు మాట్లాడుతూ..ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగవర్గం సమిష్టిగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.అలాగే ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కానందున వాటి పరిష్కారానికి పోరాడేందుకు ఉద్యోగ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ సాధన సభను విజయవంతం చేయాలని దీనికనుగుణంగా ములుగు జిల్లా ఉద్యోగ జేఏసీ అన్ని




భాగస్వామ్య సంఘాలు పాల్గొని మన సమస్యలు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేవిధంగా పాత పెన్షన్ విధానాన్ని సాధించే విధంగా ఉద్యమించాలని అన్నారు.సెప్టెంబర్1వతేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాద్ లో జరుగు పాత పెన్షన్ సాధన సభలో పాల్గొనాలని కోరారు.జేఏసీ కన్వీనర్ సంపత్ రావు మాట్లాడుతూ..సెప్టెంబర్ 1వ తేదీన జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు అధ్యక్షుడు వేం యాకూబ్ రెడ్డి,డిటిఎఫ్అధ్యక్షుడు ఆది రెడ్డి,టిటియు అధ్యక్షుడు సర్వర్ అహ్మద్,టిఆర్టీఎఫ్ అధ్యక్షుడు రాజు నాయక్, జేఏసి బాధ్యులు శ్రీరంగం, మల్లయ్య,టిఎన్జీఓస్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య లాల్ నాయక్,టిఎన్జీఓస్ జిల్లాకార్యదర్శి మేడి చైతన్య,నాలుగ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమేష్, తెలంగాణ అంగన్వాడీల జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,సిపిఓ ఫోరం అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ,మెడికల్ ఫోరం అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి,ఇరిగేషన్ ఫోరం అధ్యక్షుడు టి.ప్రదీప్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవి,శ్రీవాణి,జెసింత, తేజస్విని,కుమారస్వామి,రమేష్,శ్రీకాంత్,శ్రీధర్ రావు,రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. లయన్ గంగిశెట్టి శ్రీనివాస్, పొల్యూషన్ బోర్డ్ సహకారంతో ములుగు జిల్లా కేంద్రంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలకు సుమారు 600 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పీ ఎన్.రవీందర్ హాజరై మట్టి గణపతి విగ్రహాలు ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని,మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. 10 ఏళ్ళ నుండి మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ములుగు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.జిల్లా ప్రజలందరికీ డిఎస్పీ రవీందర్ గణపతి నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ







సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్ క్లబ్ సెక్రటరీ లయన్ చుంచు రమేష్,కోశాధికారి లయన్ ఆడెపు రాజు, లయన్ గంగిశెట్టి శ్రీనివాస్, లయన్ కొండి సాంబశివ, లయన్ మెరుగు రమేష్, లయన్ సుంకరి రవి,మార్త రమేష్, ములుగు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రమేష్, శ్రీనివాస్,శిరుప సతీష్,ఏళ్ల మధు సూదన్,నూక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం 9 వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా రైతులకు ఉచిత కరెంటు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్**

ప్రజా జ్యోతి న్యూస్//

నర్మెట గ్రామ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు పండుగ రాజారాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్యుత్ ఛార్జీలుపెంచి విద్యుత్ ప్రైవేట్ రంగం చేయాలని కుట్రతో ప్రజలను చాలా ఇబ్బందులు పెట్టారు దానికి నిరసనగా సిపిఎం 9 వామ పక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేశారు 2000 సంవత్సరం ఆగస్టు 28 న సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రైవేటు రంగం కాకుండా ఉండాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నినాదంతో చలో అసెంబ్లీ వెళ్లిన బషీర్బాగ్ వద్ద ప్రజలు ర్యాలీగా వెళుతున్న సందర్భంగా అక్కడి పోలీసులు కాల్పులు జరపడంతో ముగ్గురు సిపిఎం నాయకులు మరణించారు అలాగే వేల మంది కార్యకర్తలకు గాయాలయి బషీర్బాగ్ ఏరియా రక్తమయంలో నిండుకపోయినది ఈ సందర్భంగా పోరాటాలు జరుగుతున్న సందర్భంలో వివిధ జిల్లాలలో కమ్యూనిస్టు నాయకులను అరెస్టులు చేసి కేసులు పెట్టి



చిత్రహింసలు పెట్టారు అయినా సిపిఎం వామపక్ష పార్టీ వెనక్కి తగ్గకుండా అనేక పోరాటాలు నిర్వహించడంతో ప్రభుత్వాలు దిగివచ్చి విద్యుత్ చార్జీలు తగ్గించి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగింది ఆనాటి నుండి నేటి వరకు రైతులకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు అలాగే 200 యూనిట్లు కరెంటు రావడం కూడా సిపిఎం పోరాట ఫలితమే అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బండి నాగరాజు,ఇరుగు కృష్ణమూర్తి, బెల్లి కొమురయ్య, కొలిపాక వంశీ బండి కరుణాకర్ ప్రజ్ఞాపురం సిద్దులు ప్రజ్ఞాపురం కర్ణాకర్ ముక్కెర మల్లేష్ దండకాయల పర్వతాలు రొయ్యల కుమార్ దుద్దెడ వెంకన్న కొన్న రవీందర్ కొండ లింగం లౌక్య సుధాకర్ వన్న బాల సిద్ధ ులు వన్నె మురళి లౌక్య శీను నునావత్ నరేష్ రాజారపు రాజు ప్రజ్ఞాపురం మల్లేష్ ప్రజ్ఞాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించాలి

- విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఎమ్మెల్యే జీఎస్సార్.
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే
- లింగాల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే
- స్టోర్ రూమ్ లో కుళ్లిపోయిన టమాటాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్ట్ 28ః

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం లింగాల క్రాస్ రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మరియు వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే కు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తరగతి గదుల్లో కలియ తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కిటికీలకు మెష్ డోర్ లేకపోవడంతో దోమలు వస్తున్నాయని,గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,అట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అద్దె భవనంలో కొనసాగుతున్న గాంధీనగర్(లింగాల) మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను త్వరలోనే ప్రభుత్వ భవనంలోకి షిఫ్ట్ చేసేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం నుండి అద్దె తీసుకుంటున్న పాఠశాల



ప్రైవేటు భవన యజమానిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడ ఉన్న వసతులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు.విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుడికి అందజేత

నర్సంపేట/ప్రజాజ్యోతిః

మారుతున్న జీవన శైలికి అనుగుణంగా వచ్చిన అనేక మార్పుల్లో.. సెల్ ఫోన్ ప్రధానమైంది. శరీరంలో ఓ భాగంగా మారిపోయిన ఈ సెల్ ఫోన్ లేనిదే రోజు గడవని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో తమ ఫోన్ పోయినా.. చోరీకి గురైనా.. ఆందోళనకు గురవుతుంటారు. గతంలో తమ ఫోన్ పోతే ఇక దొరకదు అనే వాదన ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితిలో మార్పు



వచ్చింది. సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటీ రిజిస్టర్ ద్వారా మొబైల్ ఫోన్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ నీ బాధితుడికి అప్పగించిన నర్సంపేట పోలీసు.మహేశ్వరం గ్రామానికి వీరమల్ల. రాజిరెడ్డి అను వ్యక్తి జూన్ నెలలో తన ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. స్టేషన్ ఆశ్రయించగా సీఈఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేసి దర్యాప్తు చేసి ఫోన్ నీ తిరిగి అప్పగించడం జరిగింది.

# హై లెవెల్ వంతెన నిర్మించి ప్రజలను ఆదుకోండి

**ప్రభుత్వాలు మారిన కొన్ని గ్రామాలు చీకటి బ్రతుకులే**

**బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ డిమాండ్**

టేకుమట్ల ఆగస్టు 28 ప్రజాజ్యోతి న్యూస్ఃఎన్నికలు రాగానే కడుపులో తలపెట్టి హామీలమీద హామీలను గుప్పించి..మీకు అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతామని నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాక ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు.ప్రభుత్వాలు మారినా ఆ గ్రామాల ప్రజల చీకటి బ్రతుకులు మాత్రం మారడం



లేదని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగామండలంలోని అంకుషాపూర్ నుండి టేకుమట్ల అలాగే సుబ్బక్కపల్లి నుండి నవాబుపేట వెళ్లే దారిలో లో లెవెల్ వంతెనలు ఉండడం వలన వర్షాలు వస్తే చాలు మూడు గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు.మండల కేంద్రానికి నిత్యావసర సరుకులకు కోసం ఈ గ్రామ ప్రజలు నిత్యం పోయేవారని లో లెవల్ వంతెన కారణంగా వర్షం వరద నీరు దాటకుంట ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ లు ఈ మూడు గ్రామాల ప్రజల ఓట్లువేయించుకున్నారే తప్ప వారికిశాశ్వతంగా రవాణా సౌకర్యాన్ని ఏర్పరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి అంకుశాపూర్, టేకుమట్ల,సుబ్బక్కపల్లి నవాబుపేట గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ వంతెనకు..నిధులు మంజూరు చేసి ఆ గ్రామాల మధ్యన హై లెవెల్ వంతెనలను నిర్మించాలని నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు.

# ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవంతో జీవించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది**



వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :

ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జెండర్ల తో కలెక్టర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీ తో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్పుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామ న్నారు ట్రాన్స్ జెండర్ లలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరుకి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు. ఎంజి ఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పడి తే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాసరావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ఆర్థికంగా అండ కళ్యాణలక్ష్మి పథకం

**- ఉమ్మడి రేగొండ మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్న ఎమ్మెల్యే..**

ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ/కొత్తపల్లి గోరి ఆగస్టు 28: రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి రేగొండ మండలంలో రేగొండ, కొత్తపల్లి గోరి ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రేగొండ మండలంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 296 మంది కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2,96,34,336 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది యువతులు సుఖసంతోషాలతో కొత్త జీవితాన్ని ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ అర్హులైన వారందరికీ సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. పేద, నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి



నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ కాళ్ల చెప్పులరిగేలా తిరిగి అలిసిపోయారే,తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఉన్న రేషన్ కార్డులలో వారి కుటుంబ సభ్యులను జత చేయడం జరిగిందని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలి

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి ఆగస్టు 27/ ప్రజా జ్యోతి / మండల కేంద్రంలోని విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయకుడిని బుధవారం ప్రతిష్టాపన చేయడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే దంపతులు, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి భక్తి శ్రద్ధలతో పండితుల మంత్రాలతో బొజ్జ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ



గణేశ్ నవరాత్రులు భక్తి, ఆనందాల పండుగ. మన భక్తి, మన ఆనందం పర్యావరణానికి హాని చేయకుండా ఉండాలి. మట్టి వినాయకులను వినియోగించడం ద్వారా మనం భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడుతున్నాం" అని

హితంగా పండుగలు జరుపుకోవడం మనందరి బాధ్యత అని, మట్టి వినాయక విగ్రహాల వలన ప్రకృతి సమతౌల్యం కాపాడబడుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల వలన నీటి వనరులు, పర్యావరణం తీవ్రంగా నష్టపోతాయని, అందుకే ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించా లని తెలిపారు. అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎంపీ మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు, స్థానిక నాయకులు మహిళ యువజన సంఘాలు, భక్తులు పాల్గొని వినాయకుడి దర్శనం పొందారు.

# రాయపర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**-బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు**

**-గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

రాయపర్తి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి: ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, చేరికల కమిటీ కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోత్ రవి, మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ సూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ నర్సింహా, బాధవత్ రమేష్, గుగులోత్ నరేష్, భూక్య బాలు, గుగులోత్ నర్సింహా, గుగులోత్ హామర్ సింగ్, బానోత్ బాలు, గుగులోత్ సురేందర్, బానోత్ హచ్యా, బానోత్ లచ్చు, గుగులోత్ రమేష్, గుగులోత్ ప్రవీణ్, బాధవత్ శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యాలయం లో బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ



కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ,రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, యూత్ నాయకులు కోలా సంపత్, సాయి, అనిల్, ప్రవీణ్, స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ రమేష్, పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ జగన్, గుగులోత్ గౌస్ నాయక్, బాధవత్ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల ఆకస్మిక తనిఖీ చేసిన.. నర్మెట ఎస్సై

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట//**

నర్మెట మండల కేంద్రంలో ఎస్సై నైనాల నగేష్ వాహనాల ఆకస్మిక తనిఖీని చేపట్టారు ఈ సందర్భంగా వాహనదారుల నుండి వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను మరియు పొల్యూషన్ హెల్మెట్ లను తనిఖీ చేశారు. హుస్నాబాద్ జనగాం రహదారి గనుగుపాడ్ బ్రిడ్జి వద్ద లారీ బోర్లా పడిందని తెలుసుకుని నర్మెట్ట చౌరస్తా వద్ద వాహనాలను మచ్చుపాడు మీదుగా మరియు వెల్దండ మీదుగా వెళ్లేటట్లుగా గేట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# గణపతి మండళ్లకు వినాయక వ్రత సామాగ్రి పంపిణీ

**-మాజీ టి పి సి సి కార్యదర్శి,**

**-శివాని ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి**



రాయపర్తి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి : రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న 250 గణేష్ నవరాత్రి ఉత్సవ మండళ్లకు తొమ్మిది రోజుల పూజలకు అవసరమైన వినాయక వ్రత సామాగ్రిని బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఆ ట్రస్ట్ చైర్మన్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్ల సుధీర్ రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా తయారు చేయించిన కిట్లను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల చేతుల మీదుగా 250 గణపతి మండళ్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. దైవ సన్నిధానంలో ప్రతి ఒక్కరికి మనశ్శాంతి లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు,జినుగు సురేందర్ రెడ్డి, మండల నాయకులు తిరుమల మాడభూషణ కృష్ణమాచార్యులు, మహమ్మద్ నయీమ్, పెండ్లి మహేందర్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, ఉల్లెంగుల నర్సయ్య, మంద యాకూబ్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్, మెరుగు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా చీర్లవంచ రమేష్ చారి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కార్యదర్శిగా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చీర్లవంచ రమేష్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ చారి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

### ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి ఆగస్టు 28 ప్రజాజ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాధ రవి అన్న బాధ వెంకన్న కుమారుడు బాధ వాసు అనారోగ్యంతో హన్మకొండ లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్'ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకన్న తదితరులు పాల్గొన్నారూ.

## విగ్నేశ్వర యూత్ సభ్యులకు డిజె సౌండ్ సెట్ అందించిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 28 ప్రజాజ్యోతి:**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవిగ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు డీజే బాక్స్ సెట్ ను పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డివరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో10 వ వార్డ్ విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్' ను పంపిణీ చేసినవస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డ పార్టీ ముఖ్య నాయకులు కోలా సంపత్, వంగ వీరయ్య, నందనబోయిన యాకయ్య, బోయిని మధుకర్, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట ఎస్సై సాయి బాబునుని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**వర్ధన్నపేట ఆగస్టు 28(ప్రజా జ్యోతి).**
వర్ధన్నపేట ఎస్సై సాయి బాబును గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ మాజీ అధ్యక్షులు నిమ్మన బోయిన పైడి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఘనంగా విఎచ్‌పి యస్ ఆవిర్భవ దినోత్సవం

### -సెప్టెంబర్ 9 లోపే వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా వి ఎచ్ పి యస్ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వి ఎచ్ పి యస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. వీరగంటి సమ్మయ్య మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం వారికి సమాజంలో జరుగుతున్న అసమానతల కోసం ఎమ్మార్పీఎస్ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి వికలాంగులకు గుర్తింపు తీసుకురావడం అంటే ఎంతో గొప్ప విశేషమని దీనికి కారణమైన మందకృష్ణ మాదిగ వికలాంగుల కోసం నిరంతరం పోరాటం చేయడం ద్వారానే వారికి సమాజంలో విలువైన జీవనం తగ్గిందన్నారు. మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చొరవతోనే ఎన్నో విజయాలు సాధించిమని వికలాంగుల సమాజం మందకృష్ణ మాదిగ కు రుణపడి ఉంటుందని ఈ గౌరవం ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, వికలాంగుల మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, టౌన్ ప్రెసిడెంట్ ముస్తాక్, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కొమురక్క, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వామన్ రావు,బిజెపి మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మండలంలోని కట్రీ యాల గ్రామపంచాయతీ కార్యాలయా లో ముసాయిదా ఓటర్ జాబితా కార్యక్రమము

**వర్ధన్నపేట ఆగస్టు 29(ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట మండలంలోని కట్రీ యాల గ్రామపంచాయతీ కార్యాలయా లో ముసాయిదా ఓటర్ జాబితా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆహ్వానం మేరకు, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు సూచనల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై ఓటర్ ముసాయిదా కార్యక్రమంలో పాల్గొని,ఓటర్ ముసాయిదా ను, పంచాయతీ కార్యదర్శి తో కలిసి ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య గారు మాట్లాడుతూ... వార్డుల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ లిస్టును క్షుణ్ణంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బూతు కమిటీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఈ నెల 30 వ, తేదీలోప ల పరిశీలించాలని ఎమ్మెల్యే నాగరాజు గారి ఆదేశాల మేరకు పిలుపు నిస్తున్నాం.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుజ్జ రవీందర్ రెడ్డి,ఎండి అక్బర్,నాంపెల్లి రవీందర్,తీగల సునీత గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలికట్టే చిన్న రాజు లు పాల్గొన్నారు.



## దేక్కరవి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుగురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బ%శీ%దనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దెక్క రవి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి. మనోధైర్యాన్ని అందజేసి ఆర్థిక సాయం చేసిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.పాల్గొన్న మండల నాయకులుమాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ కుమార్ స్వామి, ఏఎంసి డైరెక్టర్ పుల్లూరి దామోదర్ గ్రామపార్టీ అధ్యక్షుడు బాసాటి కిషన్ ,ఐత లాస్మయ్య,మండల యూత్ అధ్యక్షులు కోతి కళ్యాణ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్.కార్యకర్తలు తదితరులుగ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండదండ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం నిరుపేద కుటుంబనికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో నిరుపేద కుటుంబనికి చెందిన దుబ్బరి సైదులు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజు, రాయపర్తి గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ పార్టీ ముఖ్య నాయకులు ఐత కుమార్, ఉబ్బని సింహాద్రి, గారే నరేష్, ఎండీ యకూబ్, గారే బాబు, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ఎంఈఓ సునీత రాణి

**భీమదేవరపల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):**
భీమదేవరపల్లి మండలంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేసిన (11) పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒప్పంద పద్ధతిపై ఇన్స్ట్రక్టర్లు, ఆయాల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సునీత రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఏడవ తరగతి చదివినవారు అర్హులని, స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వీరికి నెల జీతం 8 వేలు, 6 వేలు చొప్పున 10 నెలలపాటు చెల్లిస్తామని అన్నారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ రెండో తేదీ వరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని పిఎస్ ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, కొత్తపల్లి, రసూల్ పల్లి, ధర్మారం, వంగర, మాణిక్యాపూర్, కొప్పూర్, ముల్కనూర్ ఎస్సీ కాలనీ, యుపిఎస్ ముస్తఫాపూర్, రత్నగిరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పూజారి సాంబయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):**
గురువారం పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పూజారి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థవదేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజకీయ జీవనంలో నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని, కీ శే పూజారి సాంబయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని అన్నారు.

# యూరియా కొరతలో మండల వ్యవసాయ అధికారి పాత్ర

- రైతుల ఆరోపణ... - స్పందించని మండల వ్యవసాయ అధికారి...

-ప్రైవేటు ఫర్టిలైజర్లకు ఇండియన్ట్.. సొసైటీలకు నో ఛాన్స్ అంటున్న.. సొసైటీ అధికారులు..

-ఐదు లోడ్లకు ఇండియన్స్లు కట్టిన.. మార్క్ ఫెడ్ కు మండల అధికారుల నుంచి లేని సమాచారం...

-సరిపడా యూరియా ఉందని గప్పాలు... పంపకాల్లో విఫలాలు..

-హరిగోసపడుతున్న రైతులు..సంబంధంలేని ప్రభుత్వ అధికారుల తిప్పలు...

-నానో యూరియా కంపెనీల మాముళ్ళు..వాటికి ప్రచారానికి ప్రణాళికలు..

అందుకే మండలంలో యూరియా కోరత అంటు రైతులు..

ఆరోపణ-ఏడేళ్ళలకు పైగా అధికారి ఒకే మండలంలో విధుల్లో ఉండవచ్చా అంటున్నరైతులు..






**పర్వతగిరి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలో ఆ అధికారి వచ్చి ఏడేండ్లు దాటిన ఏనాడు రైతుల పక్షాన ఆలోచించింది లేదు. తన స్వార్థం కోసం రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గత ప్రభుత్వాన్ని వాడుకొని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కూడా మండలంలో తీష్ట వేసుకొని కూర్చున్నాడు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలకు వత్తాసు పలుకుతూ.. రాజకీయ నేతలకు పోర్లుదండాలు పెడుతూ.. సొంత ప్రచారానికి ప్రైవేటు కంపెనీలు కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన నానో యూరియా కంపెనీలకు దాసోహం అయినట్లు మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లివిరుస్తున్నాయి. ఎక్కడ చూసినా కూడా ఆ అధికారి గురించే చర్చలు. అర్ధరాత్రి మండలంలో కొన్ని ప్రైవేట్ ఫర్టిలైజర్స్ షాప్స్ లో యూరియా అధిక ధరకు అముతున్న గాని చర్యలు తీసుకుని దాఖలాలు నెలకొన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారి మండలంలో రెండు నుండి మూడు సంవత్సరాలు మాత్రమే పని చేయాల్సి ఉంది. కానీ ఈ అధికారి మాత్రం గత ఏడున్నర సంవత్సరాలుగా తీష్ట వేసుకొని కూర్చోవడం వివిధ రాజకీయ పార్టీల నాయకుల అండదండలతో అతి ఉత్సాహం చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం సూచించే ప్రైవేటు కంపెనీల నానో యూరియా ప్రచారానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఫెర్టిలైజర్స్ షాప్స్ లకు వత్తాసు పాడుతూ వారు అర్ధరాత్రులు యూరియా సరఫరా చేసిన సంఘటనలు రైతులను ఆగ్రహానికి గురిచేస్తున్నాయి.**సంబంధం లేని అధికారుల తిప్పలు:**రైతులకు అందించాల్సిన యూరియాను సకాలంలో వ్యవసాయ శాఖ అధికారులు అందించకపోవడంతో సంబంధంలేని రెవెన్యూ శాఖ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం మరియు భూ సమస్యల పరిష్కరణ... రిజిస్ట్రేషన్ లలో మరియు పోలీసు అధికారులకు వివిధ కేసులలో తీరిక లేకుండా అధికారులు ఉన్న సమయంలో యూరియా కొరత ఆ అధికారులకు తలనొప్పిగా మారింది. ఇందుకు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయ లోపం, వివిధ దశలలో వారి లోటుపాట్లు ప్రత్యక్షంగా పరోక్షంగా మండల ప్రజలు ఎదుర్కొంటున్నారు.

## మండలంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం స్టీల్ బ్యాంకుల పంపిణీ

### -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో విశిష్ట కార్యక్రమం




**భీమదేవరపల్లి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :**
ప్లాస్టిక్ రహిత సమాజం సృష్టి లక్ష్యంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ దిశగా తన తండ్రి స్మారకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం మంజుల నేతృత్వంలో భీమదేవరపల్లి మండలంలోని సుమారు 30 గ్రామ సంఘాలకు స్టీల్ బ్యాంకుల పంపిణీ జరిగింది. ఈ స్టీల్ బ్యాంకుల పంపిణీ గ్రామాలలో పొదుపు అలవాటు పెంపొందుతూ, పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు పెద్ది వెంకటనారాయణ, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలు, ఏపిఎం వేణు, సీసీలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ సుస్థిరతకు దోహదం చేసే చర్యలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.



# ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించాలి

## ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):** ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి టెండర్లతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు. ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీ తో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. ట్రాన్స్ జెండర్ లలో వికలాంగులకు ,దివ్యాంగుల పెన్షన్ మంజూరు కి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పడితే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాసరావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల భద్రతా చర్యలు కట్టుదిట్టం

## -సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు



**హసన్‌పర్తి, ఆగస్టు-28(ప్రజాజ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరిస్తూ డి.జె యజమానులను బైండోవర్ చేశారు.హసన్‌పర్తి మండల పరిధిలోని 29 మంది డి.జె యజమానులను స్థానిక తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో అనవసర శబ్ద కాలుష్యం, శాంతి భద్రతల లోపాలు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.పట్టణంలో ప్రతీ గణేష్ మండప నిర్వాహకులు శాంతి భద్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమతులు లేని శబ్ద పరికరాలను ఉపయోగించరాదని పోలీసు శాఖ సూచించింది. ప్రజల సహకారంతోనే ఉత్సవాలు శాంతియుతంగా, భక్తి భావంతో జరిగే అవకాశం ఉందని తెలిపారు.ఉత్సవాల సమయంలో చట్ట ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి అని స్పష్టం చేశారు.

# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుంది

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:** రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం,ఎమ్మార్వో ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 31 మంది కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.3100000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆయా మండలాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది యువతులు సుఖసంతోషాలతో కొత్త జీవితాన్ని ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ అర్హులైన వారందరికీ సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. పేద, నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ కాళ్ల చెప్పులరిగేలా తిరిగి అలిసిపోయారే, తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఉన్న రేషన్ కార్డులలో వారి కుటుంబ సభ్యులను జత చేయడం జరిగిందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక

## కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస

### చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి.



**పరకాల, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం పరకాల మండలంలోని నాగారం, పైడిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోసా పడుతున్నారని, కేసీఆర్ పాలనలో ఏనాడు ఎరువుల కొరత లేదని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోసా పడుతున్నారని విమర్శించారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని మంత్రులు జిల్లా అధికారులు చెప్తున్న వాస్తవ రూపంలో ఆలా లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యం వలన రైతులకు గోస వచ్చిందన్నారు. ప్రతిరోజు యూరియా కోసం యుద్ధం చేయాల్సి వస్తుంది. రానున్న స్థానిక ఎన్నికల్లో మన గులాబీ జెండా ఎగిరే విధంగా కంకణ బద్ధలై పని చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియపరుస్తూ వివరిస్తూ ఎన్నికల్లో ముందుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన అరె సాంబ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలోని మాజీ జెడ్పిటిసి చిలువేరు మొగిలి, పిఎస్ఎస్సి చైర్మన్ గుండెబోయిన నాగయ్య, చింతి రెడ్డి సాంబరెడ్డి, గురిజపల్లి ప్రకాష్ రావు, ఆముదలపెల్లి అశోక్, కోరే రమేష్, ఏరుకొండ శ్రీనివాస్, గంట సమ్మిరెడ్డి, పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరసీ సనత్, రత్నాకర్ రెడ్డి, ఇతర గ్రామాల మాజి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి

## కలెక్టర్ స్నేహ శబరీష్

### జేఎన్ఎస్ స్టేడియంలో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాట్ల పరిశీలన





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇ.ఇ. ఆర్అండ్ బీ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన గణపతి పూజలు

**ఊరువాడ కొలువుదీరిన గణపతి**

**భారీ వర్షం లోను కొనసాగిన ఊరేగింపులు**

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:** గణపురం మండల వ్యాప్తంగా గణపతి చతుర్థిని పురస్కరించుకొని గణపతి మంటపాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య విగ్రహాలను ప్రతిష్టించారు. బుధవారం భారీ వర్షం కురుస్తున్నప్పటికీ స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని ఉత్సవ కమిటీలు భారీ ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదాలను పంపిణీ చేశారు.

## బయో స్టార్ కంపెనీ వారిచే పదవతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:** గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయోస్టార్ కంపెనీ వారిచే కర్షక్ ఫర్టిలైజర్స్ (దేసు ప్రదీప్)వారి ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థుల విద్యను కొనసాగించుటకు ప్రోత్సహించడానికిగాను స్కాలర్షిప్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**టేకుమట్ల ఆగస్టు 28 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని సుబ్బక్కపల్లె సోమనపల్లి,అంకుశాపూర్ టేకుమట్ల మధ్యలో ఉన్న కల్వర్టుల ద్వారా ప్రజలు ప్రతి వానకాల సీజన్లో టేకుమట్లకు రావాలంటే కల్వర్టుల ద్వారా ప్రవహిస్తున్న వరద నీటిని దాటుకుంటూ రావాల్సిందే టూ వీలర్ వెహికల్స్,ఫోర్ వీలర్స్ వెహికల్స్ గాని దాటాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ప్రజలు ప్రతి సంవత్సరం ఎంతో ఇబ్బందిపడుతున్నారు స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే స్థానిక ఎమ్మార్వో,ఎంపీడీవో,కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రజలకు వర్షాకాల ఇబ్బందుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఇప్పటికైనా స్పందించి సకాలంలో పనులు మొదలుపెట్టే విధంగా చూడాలని లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు.



# అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తారా

**టిఆర్ఎస్ ప్రభుత్వం పేరును చెరిపే ప్రయత్నం చేస్తున్నారు**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి**

**మా ఊరి సంత షెడ్లను కూల్చివేయడం పట్ల నాయకుల నిరసన**




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:** ప్రభుత్వ నిర్మాణాలను అభివృద్ధి పేరుతో కూల్చివేస్తారా అని ఇది సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారసంత దగ్గర గత ప్రభుత్వం నిర్మించిన మా ఊరు సంత పబ్లిక్ టాయిలెట్స్ సుమారు 25 లక్షలతో నిర్మాణం చేపట్టిన షెడ్లను కూల్చివేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తేదార్ జెసిబి సహాయంతో వాటిని ధ్వంసం చేయగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ని ఆపి హెచ్చరించడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన గుత్తేదారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే దురుద్దేశంతో వీటిని ధ్వంసం చేయడం సరైన విధానం కాదని స్థానిక మండల వాసిగా అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుందని కానీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, నాయకులు ఎల్లబోయిన భద్రయ్య, మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, సింహాచలం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గణపతి పూజలు

**-భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలో గణపతి చతుర్థిని పురస్కరించుకొని గణపతి మంటపాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య విగ్రహాలను ప్రతిష్టించారు.విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారి మొదటి రోజు పూజా కార్యక్రమం వేదమంత్రోత్సవాలతో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ పూజలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి దీవెనలు అందుకొన్నారు. తొలి రోజు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళా సోదరిమనులు, గణేష్ భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి బెస్ట్ పార్లమెంటు సభ్యుడు సుధాకర్ రెడ్డికి ఘన నివాళులర్పించిన సిపిఐ నాయకులు




**ఎల్కతుర్తి ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ కార్యదర్శి సూర మొగిలి అధ్యక్ష వైంచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు కర్రె లక్ష్మణ్ హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25 తేదీన జన్మించినాడు ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడే బ్లాక్ బోర్డు చాక్పీస్ లేవని నిరసన కార్యక్రమాన్ని చేసినాడు అదేవిధంగా కర్నూలు జిల్లాలో మొట్టమొదటిసారిగా విద్యార్థి సంఘానికి ఎన్నికై విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు చేసినాడు కర్నూలు జిల్లా విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం ఎల్ఎల్బి అభ్యసించినాడు అదే అదునుగా ఆ జిల్లాలో పనిచేస్తూ మొట్టమొదటి సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనాడు అనంతరం అనేక పోరాటాలు నిర్మించి 2014లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మూడు పర్యాయాలు కొనసాగినాడు నల్లగొండ నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికై ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడు కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘం పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ గా కూడా చేసినాడు అంతటి మహోన్నత వ్యక్తి గా సురవారాన్ని పార్లమెంటు గుర్తించినది గ్రామీణ ఉపాధి పథకం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో సురవరం సుధాకర్ రెడ్డి తన గళాన్ని విప్పి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాధించుటలో సుధాకర్ రెడ్డి పాత్ర గణనీయమైనదని వారు అన్నారు ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ మండల కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కల మనోహర్ రావు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జూపాక రవీందర్ కర్ర రాజు విద్యార్థి సంఘం నాయకులు కొండ చరణ్ సాయిచంద్ ఉప్పుల వినయ్ పెండ్యాల బన్ని పెండ్యాల అరుణ్ సిపిఐ నాయకులు గద్దం లలిత ఊరు గొండ మొగిలి గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- బుద్దారంలో వినాయకుడి పూజలో ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా గణపురం మండలం బుద్దారం గ్రామంలో వినాయకుని ప్రతిష్టించి తొలి పూజను భక్తిశ్రద్ధలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు – పద్మ దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని



విఘ్నేశురుడినిఎమ్మెల్యేఆకాంక్షించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల మహిళలకు స్టీల్ బ్యాంకు పంపిణీ చేసిన పొన్నం మంజుల

**ఎల్కతుర్తి ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హుస్నాబాద్ నియోజకవర్గం పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల మహిళలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి పొన్నం, మంజుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటనారాయణ గౌడ్, పెద్ది ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సుకినే సంతాజి, జిల్లా నాయకులు బొల్లెపోగు రమేష్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, కామెర్ల రమేష్,యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, శనిగరం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,అంబాల శ్రీకాంత్, హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన



కార్యదర్శి సాహు, గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్,బత్తిని రవీందర్, పాక రమేష్, దాట్ల ప్రవీణ్, కళ్యాణ్,మల్లేశం డాక్టర్ అక్కు శ్రీనివాస్ అంబాల జగన్ వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలకు రైట్ రైట్..

**ఐదున్నరేళ్ల రైతుల ఎదురుచూపులకు తెర**

**హైకోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణకు మార్గం సుగమం**

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తెచ్చిన జీవో 112పై హైకోర్టులో కేసు**

**పాత చట్టం స్థానంలో కొత్తగా భూ భారతిచట్టం రావటంతో తొలిగిన అడ్డంకులు**

**క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం అర్హులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు**

**భూ భారతి సదస్సుల్లో భారీగా దరఖాస్తులు**

**ఉమ్మడి జిల్లాలో 1,66,784 దరఖాస్తులకు కలగనున్న మోక్షం**

**వరంగల్ :** సాదా బైనామాలకు అడ్డంకులు తొలిగాయి. ఐదున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన 112జీవో స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావటంతో పాటు ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారంపై విధివిదానాలను హైకోర్టుకు సమర్పించింది. దీంతో హైకోర్టు తన ముందు ఉన్న పిల్‌ను కొట్టివేసింది. ప్రభుత్వం సాదా బైనామాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2020 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,66,784దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లోనూ భారీగా సైదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్‌తో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగుతుందనే ఆనందంలో అన్నదాతలు ఉన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది సాదాబైనామాలు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్య పరిష్కరించేందుకు 2016లో జీవో నెం.153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2వ తేదీకి ముందుగా సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్దత కల్పించాలని నిర్ణయించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో నెంబరు 112ను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసిన సాదాబైనామాల ప్రక్రియ ముందుకు సాగలేదు. సాదాబైనామాల సమస్య పరిష్కారం కాకుండానే 29 అక్టోబరు 2020లో జీవో నెంబరు 112ద్వారా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల చట్టాన్ని తెచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ నిర్మల్‌కు చెందిన షిండే దేవిదాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు జీవో అమలును నిలిపివేస్తూ 2020 నవంబరు 11న మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం సాదాబైనామాలకు చట్టబద్దత కల్పిస్తుందనే ఆశతో అప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,377 రెవెన్యూ గ్రామాల నుంచి 1,66,784మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో వరంగల్ జిల్లాలో 26,630 పెండింగ్ సాదాబైనామాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో 27,057 దరఖాస్తులు, జనగామ జిల్లాలో 10,350 దరఖాస్తులు, మహబూబాబాద్ జిల్లాలో 31,250 దరఖాస్తులు, ములుగు జిల్లాలో 20,150 దరఖాస్తులు, భూపాలపల్లి జిల్లాలో 51,347 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

# భూలక్ష్మి గ్రామదేవత వద్ద బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు**

**ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 28:**
గణపురం మండల కేంద్రంలో గ్రామ దేవతలు భూలక్ష్మిదేవి పరిసరాలలో



స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిచి దారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించరు అలాగే విపరీతంగా కురిసిన భారీ వర్షానికి గణపురం మండల కేంద్రంలోని గుడివాడ ప్రాంతాల్లో చాలా ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుకోవడం జరిగింది ఇది కేవలం ఊర కాలువను శుభ్రం చేయకుండా చెత్తాచెదారం పిచ్చి మొక్కలు పేరుకోవడం వల్ల వచ్చిన వరద నీరు. కాలువలు సాపు లేనందున వలన ఇళ్లలోకి నీరు చేరడం జరిగింది అది తెలుసుకున్న బిజెపి మండల పార్టీ బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో ఫోన్లో మాట్లాడి సమస్యను మళ్ళీ పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని కోరడం జరిగింది లేనిపక్షంలో నిరసన కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మధాసు మొగిలి, డాకురి కృష్ణ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు,దుగ్గుషెట్టి.పూర్ణ చందర్, మండల మహిళా నాయకురాలు బొల్లం అరుణ,బిజెపి మండల నాయకులు మంథల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన బ్యాంక్ మేనేజరును సస్పెండ్ చేయాలి

**- బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్**

**- మేనేజర్ పై సిబిఐ విచారణ జరిపించాలి**

**- క్రిమినల్ కేసు నమోదు చేయాలి - ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో**

**- "ప్రజాజ్యోతి" వార్త కథనాలకు విశేష స్పందన**

**మహాముత్తారం, ఆగస్టు28. ప్రజాజ్యోతి**
మహాముత్తారం మండలంలో ప్రజలను మోసం చేస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని గురువారం బ్యాంకు ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బాధితులకు అండగా బిఆర్ఎస్ మండల నాయకులు మద్దతు తెలుపుతూ దర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గిరిజన ఆదివాసీ అయిన కొప్పుల చంద్రక్కకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ మేనేజర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొప్పుల చంద్రక్కకు తెలియకుండా తన ఖాతాలోకి ఒక లక్ష 48 వేల రూపాయలు డబ్బులు జమ చేసి మళ్లీ బ్యాంక్ మేనేజరే తమ దగ్గర వ్యక్తికి ట్రాన్స్ఫర్ చేసుకోవడాన్ని ప్రజాసంఘాలు వ్యతిరేకించాయి. మండల కేంద్రానికి చెందిన మరో మహిళ అకౌంట్ లోకి ఒక లక్ష 50 వేల రూపాయలు కొట్టి మళ్లీ బ్యాంక్ అధికారులే తమ అకౌంట్లోకి డబ్బులు జమ చేసుకుని వాటికి ప్రతి సంవత్సరం బ్యాంకు మేనేజర్ వడ్డీ కట్టుకోవడం మోసపూరితమైన చర్య దుయ్యబట్టారు. బ్యాంకులో పనిచేస్తూ ప్రభుత్వ సంపదను దొంగలిస్తున్నాడని ఎన్ని కోట్లు అక్రమాలు జరిగాయో ఎవరికి తెలియదని మేనేజర్ పై సిబిఐ విచారణ జరిపించాలని ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. కంచే చేను మేసిన చందంగా తయారైన బ్యాంకు మేనేజర్ ను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి డబ్బులను రికవరీ చేసి అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోరారు. అనంతరం బాధితులు తమకు న్యాయం చేయాలని మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, మహాముత్తారం అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మార్క రాముగౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి,బండి గణేష్, రామటెంకి సమ్మయ్య, పుల్యాల సురేష్, పున్నమి చంద్, రాజేందర్, తడాన్ల శివ, తడాన్ల గంగక్క, బంధం శ్రీధర్, కలుగూరి మహేందర్, కలుగూరి సడవలి,కలుగురి లచ్చయ్య, మల్కం సమ్మయ్య, మడ రవి, కంతి రవి, కురుసం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.